క్లుప్తంగా

నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్



గొల్లప్రోలు మండలం చెందుర్తిలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు

పిఠాపురం: నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ఎన్నికలకు బుధవారం అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 14న నీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం పట్టణం, గొల్లప్రోలు నగర పంచాయతీ, గొల్లప్రోలు, పిఠాపురం, కొత్తపల్లి మండలాల్లో 37 సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల వివరాలను తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, నీటిపారుదల శాఖ కార్యాలయాల్లోని నోటీసు బోర్డుల్లో ఉంచారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు సాగునీటి సంఘాలకు రెండు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ నెల 14న సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, 17న డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆరోగ్యం.. మన చేతుల్లో..

- పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలి
- తాజా కూరలు, పండ్లు తినాలి
- వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరి



పెద్దాపురంలో తాజా కూరగాయల దుకాణం

పెద్దాపురం: మారుతున్న కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలి. మూడేళ్ల క్రితం కోవిడ్ వంటి విపత్తుల తర్వాత మానవుని జీవనశైలి పూర్తిగా మార్పు చెందింది. మనుషులు రోగాలకు గురికావడం సహజంగా జరుగుతోంది. కారణం అప్పటి వరకూ ఒక విధమైన వాతావరణంలో మార్పు రావడంతో ఏదో ఒక వ్యాధి బారిన పడక తప్పడం లేదు. పరిశుభ్రమైన ఆహారాన్ని తినేవారు కాలాలు మారినా వ్యాధుల బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత, పరసరాల పరిశుభ్రతతో పాటు వ్యాయామం, యోగా, ధ్యానం, మంచి ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

జంక్ ఫుడ్స్‌కు దూరం

మానవుని జీవనశైలిలో తాజా కూరగాయలు, పండ్లు నిత్యం ఆహారంలో భాగంగా చేసుకోవాలి. నిల్వ చేసిన ఆహార పదార్థాలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలి. తీపి పదార్థాలు తక్కువ గాను, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ప్రధానంగా పిజ్జాలు, బర్గర్లు, జంక్‌ఫుడ్స్, కూల్‌డ్రింక్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి. డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరి నీరు, మజ్జిగతో చేసే లస్సీ, బటర్ మిల్క్, చెరకు రసం తీసుకోవడం మంచిది.

పాలు, పప్పుధాన్యాలు, పండ్లకు ప్రాధాన్యం

కలుషితమైన తాగునీటిని తీసుకోవడం వల్ల మనిషి త్వరగా వ్యాధుల బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాలాన్ని బట్టి పరిశుభ్రమైన తాగు నీరు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల వ్యాధుల బారినపడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఆహారంలో నిత్యం పప్పుధాన్యాలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవడం మంచిది. ఉదయం, సాయంత్రం సమయాల్లో డ్రైఫ్రూట్స్ తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలానికి అనుగుణంగా పండ్లు తీసుకోవడం మంచిది. దీని వలన శరీరంలో రక్త ప్రసరణ బాగుంటుంది.

చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి

భోజనానికి, టిఫిన్‌కు ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి, ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. ఆహారం రుచి తెలియడమే కాకుండా త్వరగా జీర్ణమవుతుంది. ఆహారాన్ని ఒకేసారి ఎక్కువగా తీసుకోకుండా జాగ్రత్త పడాలి. జీర్ణ వ్యవస్థపై పెద్దగా భారం పడకుండా చూడాలి.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి



మన ఆరోగ్యం కాపాడుకునే బాధ్యత మన చేతుల్లోనే ఉంది. తాజా కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. శీతాకాలంలో త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలి.

– డాక్టర్ భ్రమరాంబ, ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి, పెద్దాపురం

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గ్రామోత్సవం



తాటిపర్తిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

పిఠాపురం: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో వేంచేసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గ్రామోత్సవం బుధవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ఆకొండి వెంకటేశ్వరశర్మ, ప్రభాకరశాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని మయూర వాహనంపై అధిష్ఠించగా వేదమంత్రాలు, బాణసంచా కాల్పుల నడుమ స్వామి వారి గ్రామోత్సవం కనులపండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మేలైన విత్తనంతో కర్ర పెండలంలో లాభాలు

ఐసీఆర్ఐ సీటీసీఆర్ఐ శాస్త్రవేత్త జగన్నాథం

పెద్దాపురం: మేలైన విత్తన ఎంపికతో కర్ర పెండలం సాగులో లాభాలు ఆర్జించవచ్చని తిరువనందపురం ఐసీఆర్ఐ సీటీసీఆర్ఐ శాస్త్రవేత్త డాక్టర్ డి.జగన్నాథం అన్నారు. మండలంలోని రాయభూపాలపట్నం గ్రామంలోని కర్ర పెండలం సాగును పెద్దాపురం దుంప పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎం.జానకితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ సాగుకు ముందే మేలైన కర్రపెండలం విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, తద్వార దుంప సాగు రైతులు మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. వ్యవసాయ అధికారులు సూచించే యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. అనంతరం గ్రామంలో రైతులు పండిస్తున్న విధానాన్ని అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. శాస్త్రవేత్త జానకి మాట్లాడుతూ దంప సాగులో మెళకువలను రైతులకు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రకాష్, ప్రియాంక, వీహెచ్ఏలు మాదబోయిన చిలకమ్మ, పి.సత్య, రైతులు కల్లూరి వెంకట్రావు, మోరంపూడి ఆదినారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌బీ పట్నంలో దుంప సాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు జగన్నాథం, జానకి



రైతులకు మెళకులు తెలియజేస్తున్న శాస్త్రవేత్త జానకి

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



పెద్దాపురంలో మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

సామర్లకోట: జీతాలు పెంచాలని కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలోని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజూ కొనసాగింది. విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఔట్ సోర్సింగ్ కార్మిక సంఘ అధ్యక్షుడు ఉండవిల్లి వీవీ రామరాజు మాట్లాడుతూ ఇంజినీరింగ్ శాఖలో 27 మంది టెన్నికల్, నాన్ టెక్నికల్ కార్మికులు పని చేస్తున్నారని, టెక్నికల్ సిబ్బందికి రూ.29,200, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ.24,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. 15 ఏళ్లకు పైబడి పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో 365 రోజులు పని చేస్తున్నామని, విధి నిర్వహణలో చనిపోయిన వారికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెకు కౌన్సిలర్ నేతల హరిబాబు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు సంఘీభావం తెలిపారు. సీపీఎం నాయకులు కరణం ప్రసాదరావు, బాలం శ్రీనివాసరావు కార్మికుల న్యాయమైన కొర్కెలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పులపకూరి రామకృష్ణ, ఉప కార్యదర్శి కాటంరెడ్డి ఏసు, కోశాధికారి నక్క రత్నంరాజు, ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన

పెద్దాపురం: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మూడో రోజు బుధవారం కార్మికులు వినూత్న నిరసన చేపట్టారు. ప్రభుత్వ ధోరణికి నిరసనగా మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సుంకర నాగేశ్వరరావు, కేవీ రమణ మాట్లాడుతూ టెక్నికల్ కార్మికులు 29,200, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ.24,500 వేతనం ఇవ్వాలని, 15 ఏళ్లు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు రూ.పది లక్షలు, అంగవైకల్యం అయితే రూ.ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వామి, బాలు, రామకృష్ణ, బషీర్ తదితరులు పాల్గొన్నారు,



మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

రెవెన్యూ సదస్సుకు 22 దరఖాస్తులు

కొత్తపల్లి: గ్రామాల్లోని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ చిన్నారావు తెలిపారు. మండలంలోని గొర్సలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు 22 దరఖాస్తులు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరిస్తామన్నారు. గురువారం ఇసుకపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాండ్రకోటలో క్రిస్మస్ వేడుక

పెద్దాపురం: మండలంలోని కాండ్రకోట క్రీస్తు శాంతి ప్రార్థన మందిరంలో గురువారం క్రిస్మస్ వేడుక నిర్వహించనున్నట్లు మందిర నిర్వాహకుడు నంగిన శామ్యూల్ సుదీప్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏటా నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సాయంత్రం ఆరు గంటల ఆరాధన ప్రారంభమౌతోందన్నారు. క్రీస్తు శాంతి ప్రార్ధనా మందిరాల వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, సామర్లకోట బిషప్ టి.బ్లెస్సింగ్ క్రిస్మస్ వర్తమానాన్ని అందిస్తారన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

ఘనంగా గీతా జయంతి

పిఠాపురం: స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం గీతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాయప్రోలు వీఎస్ కామేశ్వర శర్మ గురువు సంపూర్ణ గీతా పారాయణం చేశారు. శ్రీవిద్యా గణపతి సేవా సమితి సభ్యులు, వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తలు మల్యాల వెంకటశేషశయనరావు ఆయనకు పూలమాల, స్వామివారి శేష వస్త్రం అందించి సత్కరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పొల్యూషన్ వాహనం ప్రారంభం



ఉప్పాడలో పొల్యూషన్ వాహనాన్ని ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్

కొత్తపల్లి: మండలంలోని ఉప్పాడలో కృష్ణ ట్రావెల్స్ నిర్వాహకుడు సోమరెడ్డి నారాయణ రావు ఏర్పాటు చేసిన పొల్యూషన్ వాహనాన్ని బుధవారం పిఠాపురం సీఐ శ్రీనివాస్ ప్రారంభించారు. కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలం ఆక్రమణ



అమీనాబాదులో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న ఇల్లు

- అధికారుల నోటీసులు బేఖాతరు
- ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతున్న ప్రజలు

కొత్తపల్లి: మండలంలోని అమీనాబాదులో కొందరు పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టారు. గతంలో ఈ స్థలంలో బావి ఉండేది. స్థానిక ప్రజలు ఈ బావినే ఉపయోగించుకునేవారు. తదనంతరం పైపులైన్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వం తాగునీరు అందిచడంతో ఈ బావిని పూర్తిగా మూసివేశారు. దీంతో ఈ స్థలంపై ఆక్రమణ దారులు కన్ను పడింది. ఎటువంటి అనుమతులు లేకుండా పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే గోతులు తవ్వి పిల్లర్లు సైతం వేశారు. పంచాయతీ స్థలాన్ని ఆక్రమంచి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కబ్జాదారులకు గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రవికుమార్ నోటీసులు జారీ చేశారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. కాగా ఇటీవల సాధారణ బదిలీల్లో పంచాయతీ కార్యదర్శి బదిలీ అయ్యారు. నూతనంగా నియమితులైన కార్యదర్శి పట్టించుకోకపోవడంతో ఆక్రమణ దారులు ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆక్రమణ దారులకు నోటీసు ఇస్తున్న పంచాయతీ కార్యదర్శి రవికుమార్ (ఫైల్)

శ్రీపాద శ్రీవల్లభస్వామికి లక్ష తులసి అర్చన

పిఠాపురం: శ్రీపాద శ్రీవల్లభుడు, దత్తాత్రేయుని జన్మస్థలమైన పిఠాపురంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గో రోజు బుధవారం స్వామివారికి లక్ష తులసి అర్చన, విశేష పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.





శ్రీపాద శ్రీవల్లభ స్వామికి లక్ష తులసి పూజ చేస్తున్న అర్చకులు. (అంతర చిత్రం) ప్రత్యేక అలంకరణలో స్వామివారు